జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 పేజీలు : 14

2 లో..



తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

# భూసార పరీక్షలను చేయించుకోవాలి

అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు,
అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉంది
ఉద్యాన పరిశోధనలో భాగంగా భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలి
జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




2 లో..

## ఎన్నికల హామీని నెరవేర్చిన మున్సిపల్ వైస్ చైర్మన్

హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి) మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ తన మాట నిలబెట్టుకున్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో వార్డులో ఇళ్ళ ముందు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని వార్డు ప్రజల అభ్యర్థన మేరకు విద్యుత్ అధికారులతో మాట్లాడి ఇళ్ళకు ముందు ఉన్న స్తంభాలనూ ప్రక్కకు జరిపించి సమస్యను తీర్చారు. అలాగే అవసరం ఉన్న చోట అదనపు స్తంభాలు వేయించి విద్యుత్ సమస్యను తీర్చడంతో స్థానిక ప్రజలు ధన్యవాదములు తెలిపారు.



## నల్లగొండ జిల్లాకు నూతనంగా స్నిఫర్, ట్రాకర్ శునకాలు చేరిక

8 నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకుని జిల్లా ఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన డాగ్ హ్యాండ్లర్లు

12 లో..



## అంగన్వాడి సెంటర్ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి): గ్రామపంచాయతీ పరిధిలోని నార్కట్ పల్లి మూడు అంగన్వాడి సెంటర్ల నూతన భవననిర్మాణ పనులకు గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, వార్డ్ మెంబర్స్, ఎంపీడీవో ఉమేష్ కుమార్, పంచాయతీరాజ్ డి ఈ మహేష్, పంచాయతీ కార్యదర్శి సుభాన్, అంగన్వాడి టీచర్లు, సభ్యులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

**కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

కార్యాలయ రికార్డులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం అయన కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ తో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ సెక్షన్, ఇతర విభాగాల సహాయకుల వద్దకు వెళ్లి రికార్డులు, ఫైళ్లు, తదితర వివరాలను అడిగారు. అంతేకాక భూ భారతిలో ఎన్ని ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని .....? సంబంధిత సెక్షన్ క్లర్క్ ను ఆరా తీశారు. సిబ్బంది కార్య స్థానంలో ఉండాలని చెప్పారు. కార్యాలయ రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కొత్త రేషన్ కార్డు నిమిత్తం పెల్లిపాకలకు చెందిన పాక వెంకటయ్య కార్యాలయానికి రాగా, వివరాలను అడిగి తెలుసుకుని వెంకటయ్య దరఖాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని డి టి కి సూచించారు.

# ఇద్దరు మావోల లొంగుబాటు

**పునరావాసం కల్పిస్తామన్న అల్లూరి జిల్లా ఎస్పీ**

**పాడేరు,**

ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమితి బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ- డివిజినల్ ఏరియా కమిటీ మెంటర్ , బడ్చే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితం అయ్యాయని వివరించారు. నేపథ్యంలో ప్రాణ భయం ఏర్పడిందని వివరించారు. మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం కూడా ఒక కారణమన్నారు. అలాగే సిద్ధాంతాలపై విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్ధాంతాలపై నిరాశ పెరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో తమ కార్యకలాపాల తీవ్రంగా బలహీనపడ్డాయని చెప్పారు. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు – ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చామన్నారు.

# భూసార పరీక్షలను చేయించుకోవాలి

**అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు, అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉంది**

**ఉద్యాన పరిశోధనలో భాగంగా భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి బత్తాయి సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు బత్తాయి సాగులో మెలకువలు, మార్కెటింగ్ విధివిధానాలు, అధ్యయనాలు క్షేత్రస్థాయి సందర్శనలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతుల తో నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థల పై ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ఒకప్పుడు మంచి పేరు పొందిందని, అయితే కాలానుగుణంగా వివిధ కారణాలవల్ల జిల్లాలో బత్తాయి సాగు 41 వేలకు పడిపోయిందని అన్నారు. ఇందుకు గల కారణాలను తెలుసుకోవడమే కాకుండా, బత్తాయి మార్కెటింగ్ విధానాలు ఎలా ముందుకు తీసుకువెళ్లాలో చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. బత్తాయి ద్వారా మంచి దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందుతున్న రైతుల క్షేత్రాలను సందర్శించాల్సిన అవసరం ఉందని, అంతేకాక బత్తాయిలో మంచి దిగుబడులు పొందే రైతుల సహకారం తీసుకోవాలని సూచించారు. ముందుగా జిల్లాలోని బత్తాయి రైతులందరూ భూసార పరీక్షలను చేయించుకోవాలని చెప్పారు. బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సంఘటితంగా రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా మార్కెటింగ్ అలాగే లాభాలు పొందేందుకు నాబార్డు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. మండలాలలో రైతులు సంఘటితంగా ముందుకు వస్తే ఎఫ్ పి ఓ ఏర్పాటుకు నాబార్డు పరిశీలిస్తుందన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2011 లో లక్ష పైగా ఎకరాలలో బత్తాయి పంటలు సాగయ్యాయని, ఇప్పుడది 41,000 ఎకరాలకు పడిపోయిందని, మార్కెట్ సమస్యలు, దళారీల బెడద, తదితర కారణాలవల్ల బత్తాయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయితే మార్కెట్ సమస్యను తొలగించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఉద్యాన పరిశోధనలో భాగంగా భవిష్యత్తులో బత్తాయికి ఎదురయ్యే సమస్యలపై కూడా సైంటిస్టులు దృష్టి సారించాలని, బత్తాయి లో ఉత్తమ నిర్వహణ ఫలితాల పై రైతులకు శిక్షణ ఇవ్వాలని, విచక్షణారహితంగా పురుగు మందులు వాడకుండా అధిక దిగుబడులు సాధిస్తున్న రైతులతో ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయించి శిక్షణ ఇప్పించాలని, ఎప్పటికప్పుడు బత్తాయి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని, సమిష్టిగా బత్తాయి సాగులో ఎదురయ్యే సమస్యలు ఎదుర్కొనేందుకు లాభాలు అర్పించేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయడం, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అన్నారు. జిల్లాలో బత్తాయి రైతుల సమస్యలపై పూర్తిస్థాయిలో విపులణాత్మక నివేదిక రూపొందించాల్సిందని తెలిపారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రంలో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే ఇతర సమస్యలను పరిష్కరించి రైతులకు ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని బత్తాయి రైతులకు సరైన మొక్కలు లేకపోవడం, మొక్కలకు అందించే ఎరువులు సరిగా వాడకపోవడం, పంట అమ్ముకోవడంలో ఇబ్బంది వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పత్తి సంస్థగా ఏర్పడితే దానికి లైసెన్స్ వస్తుందని, అలాగే సేంద్రీయ వ్యవసాయం వల్ల లాభాలు వస్తాయని, రైతులు సేంద్రియ వ్యవసాయం, జీవ ఎరువులను




వినియోగించాలని అన్నారు. జిల్లాలో బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామని, బత్తాయిలో అభ్యుదయ రైతులను గుర్తించి ఇతర రైతులకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఎం ఐ డి హెచ్ పథకం కింద రెండు సంవత్సరాల నుండి ఉద్యాన రైతులకు సహకారం అందిస్తున్నామని, ఈ సంవత్సరం 145 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని తెలిపారు. బత్తాయిలో గ్రేడింగ్ పద్ధతి పాటించాలని, బత్తాయి రైతులు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడంలో ఉద్యాన శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. భవిష్యత్తులో వినియోగదారులు రైతుల వద్దకే వచ్చి ఉద్యాన పంటలు కొనే విధంగా టీజీ ఆర్గానిక్ పోర్టల్ ను ఏర్పాటు చేయనున్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ సేంద్రియ వ్యవసాయానికి మల్లాల్సిన అవసరం ఉందని, దీని ద్వారా భవిష్యత్తులో బత్తాయి సాగు పెరుగుతుందన్నారు. ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డ్ సిజిఎం గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్ ఖాన్, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బత్తాయి రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి పద్మా రెడ్డి వాసుదేవ రెడ్డి తదితరులు మాట్లాడుతూ బత్తాయి అమ్ముకోవడానికి ఉన్న సమస్యలను తొలగించాలని, మార్కెట్లో స్వేచ్ఛగా బత్తాయి అమ్ముకునేలా చూడాలని, బత్తాయికి ప్రత్యేకంగా సూచనలు, సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేకంగా అధికారులను ఏర్పాటు చేయాలని కోరారు. నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు రాజా గౌడ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన శాఖ అధికారులు, హాజరయ్యారు.



# ఎమ్మెల్యేను కలిసిన ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్



**రామన్నపేట ఫిబ్రవరి 19: ప్రజా జ్యోతి**

రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శ్వేత ప్రియాంక, గురువారం డిసిహెచ్ఎస్ చిన్నా నాయక్ తో కలిసి మర్యాదపూర్వకంగా నకిరేకల్ ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేముల వీరేశం ను నకిరేకల్ లోని ఆయన నివాస గృహంలో కలిశారు. పూల బొక్కెను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. మార్చ్ 2వ తేదీన అభివృద్ధి సలహా కమిటీ సమావేశం నిర్వహించి సమస్యల పై చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుందామని తెలిపారు.

# గురుకుల విద్యార్థులకు అండగా భీమ్ ఆర్మీ

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి):**

గురుకుల పాఠశాల విద్యార్థులకు భీమ్ ఆర్మీ అండగా ఉంటున్నదని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారుకొండ వెంకటేష్ అన్నారు. నల్లగొండ గంద వారి గూడెం ఎస్ ఎల్ బి సి. సి, ఓ,ఈ,గురుకుల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు. చాడ సాహిత్య 85 శాతం, సంగి 84 శాతం, పేరం బుదురు కుసుమ 79 శాతం, హిందూ 77 శాతం, జెఈఈ మెన్స్ లో సత్తా చాటారు. విద్యార్థులను తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు చారుకొండ వెంకటేష్ సూచనమేరకు వారిని భీమా ఆర్మీ ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించారు. భీమ్ ఆర్మీ అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యులు. చారు కొండ వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో పేద వర్గాలకు చెందినటువంటి పిల్లలు మట్టిలో ఆణి ముత్యాలను వెలికి తీసి నాణ్యమైన విద్యను అందించడం,




అదేవిధంగా భవిష్యత్తులో అంబేద్కర్ కలలు కన్న రాజ్యాంగాన్ని నిర్మించడంలో ఈ బీమార్మి పనిచేస్తుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ లలితా కుమారి మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం నిరంతరం కష్టపడుతూ ఈ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది చదువు ఒకటే అని, విద్యార్థులకు తెలియజేస్తూ, హాస్టల్లో ఉన్న విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటున్నానని భవిష్యత్తు లో ఉత్తమ విద్యార్థులుగా ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నర్సిరెడ్డి, నీరజ, సైదులు, కృష్ణా,నవీన్ పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాం

## బత్తాయిలో జీవ ఎరువులు వాడడం వల్ల లాభాలు పెరిగే అవకాశం ఉంది

## రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష

**నల్గొండ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బత్తాయి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష అన్నారు. బత్తాయి రైతుల తో రైతు



ఉత్పాదక సంస్థ ఏర్పాటు ద్వారా వారికి లాభం చేకూర్చేందుకు ఉద్దేశించి గురువారం కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆమె గుర్రంపోడు మండలం, బ్రాహ్మణగూడెం లో బత్తాయి రైతు శ్రీనివాస యాదవ్ జీవ ఎరువులను వినియోగించి అధిక దిగుబడులను



సాధిస్తున్నారని తెలుసుకొనిజిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తో కలిసి రైతు శ్రీనివాస యాదవ్ బత్తాయి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ జిల్లా బత్తాయి సాగుకు ప్రసిద్ధి అని, అయితే వివిధ కారణాల వల్ల ఇటీవల కాలంలో జిల్లాలో బత్తాయి సాగు పూర్తిగా తగ్గిపోయిందని, రైతులు పడుతున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు, అలాగే నాబార్డు సహకారంతో రైతు ఉత్పాదక సంస్థల ను ఏర్పాటు చేసి రైతులకు మేలు చేసేందుకు, అధిక లాభాలు పొందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బత్తాయిలో జీవ ఎరువులు వాడడం వల్ల లాభాలు పెరిగే అవకాశం ఉందని శ్రీనివాస్ యాదవ్ బత్తాయి క్షేత్రాన్ని పరిశీలించిన తర్వాత అర్థమైందని, అందువల్ల రైతులు బత్తాయి సాగులో సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కాగా రైతు శ్రీనివాస యాదవ్ తన 8 ఎకరాల పొలంలో జీవ ఎరువులను ఉపయోగించి బత్తాయి సాగు చేస్తు లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ సందర్భంగా వర్మి కంపోస్టు, జీవ ఎరువులు, పురుగులను నియంత్రించే మందులను వీరు పరిశీలించారు. ప్రొఫెసర్ ఆరిఫ్ ఖాన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, ఉద్యాన అధికారి అనంతరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన రైతులు ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లకు బత్తాయి, జామ, వాటర్ ఆపిల్ వంటి ఉద్యాన ఫలాలను బహూకరించారు.

# బత్తాయి సాగులో ఆధునిక పద్ధతులతో అధిక లాభాలు సాధించాలి: జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 19,(ప్రజాజ్యోతి):**

నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి, బత్తాయి సాగు ద్వారా అధిక లాభాలు ఆర్జించేందుకు ఆధునిక సాగు పద్ధతులు, సమర్థవంతమైన మార్కెటింగ్ విధానాలు, క్షేత్రస్థాయి అధ్యయనాలు చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.గురువారం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రంలో బత్తాయి రైతులతో, నాబార్డు సహకారంతో ఏర్పాటు చేయనున్న రైతు ఉత్పాదక సంస్థలపై నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నల్గొండ జిల్లా ఒకప్పుడు బత్తాయి సాగుకు ప్రసిద్ధి గాంచిందని, 2011లో లక్ష ఎకరాలకు పైగా సాగు జరిగిందని, ప్రస్తుతం అది సుమారు 41 వేల ఎకరాలకు పడిపోయిందని తెలిపారు. ఇందుకు గల కారణాలను విశ్లేషించి, మార్కెటింగ్ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మంచి దిగుబడులు సాధిస్తున్న రైతుల క్షేత్రాలను సందర్శించి, వారి అనుభవాలను ఇతరులకు పంచాలని సూచించారు. ముందుగా రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.రైతులు సంఘటితంగా ముందుకు వచ్చి రైతు ఉత్పాదక సంస్థలు ఏర్పాటు చేసుకుంటే, మార్కెటింగ్ మరియు లాభాల విషయంలో నాబార్డు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మండలాల వారీగా రైతులు సంఘటితంగా ముందుకు వస్తే రైతు ఉత్పాదక సంస్థల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ రాజిరెడ్డి మాట్లాడుతూ, మార్కెట్ సమస్యలు, దళారీల బెడద కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉత్తమ నిర్వహణ పద్ధతులు, శాస్త్రీయ సలహాలు రైతులకు అందించాలని, విచక్షణారహితంగా పురుగుమందులు వాడకుండా ప్రదర్శన క్షేత్రాల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు కల్పించడం అవసరమన్నారు. జిల్లాలో బత్తాయి రైతుల సమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించాలని పేర్కొన్నారు.రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ, నాణ్యమైన మొక్కల లభ్యత, సరైన ఎరువుల వినియోగం, మార్కెటింగ్ లోపాలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని తెలిపారు. రైతులు సంఘటితంగా రైతు ఉత్పాదక సంస్థగా ఏర్పడితే అనుమతులు పొందడం సులభమవుతుందని, సేంద్రియ వ్యవసాయం, జీవ ఎరువుల వినియోగం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చన్నారు. రాష్ట్రంలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం కింద ఈ ఏడాది 145 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వినియోగదారులు నేరుగా రైతుల వద్ద నుంచే ఉద్యాన పంటలు కొనుగోలు చేసేలా ప్రత్యేక పోర్టల్ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఆర్గానిక్ ఫర్టిలైజింగ్ సర్టిఫికేషన్ డైరెక్టర్ కిరణ్ కుమార్, నాబార్డు ప్రధాన అధికారిగా గణపతి, ప్రొఫెసర్ ఆరీఫ్ ఖాన్, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్, ఉద్యాన శాస్త్రవేత్తలు రాజా గౌడ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని తదితరులు పాల్గొన్నారు.బత్తాయి రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పద్మా రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితరులు మాట్లాడుతూ మార్కెట్ సమస్యలను తొలగించి, స్వేచ్ఛగా పంట అమ్ముకునే అవకాశాలు కల్పించాలని, ప్రత్యేక అధికారులను నియమించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రకృతి ఒడిలో... సేద్యం మడిలో...

హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)

రసాయన ఎరువులతో భూసారం దెబ్బతింటోంది.వాటితో పండించిన పంట ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి.కషాయాలు, జీవామృతం తో పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు గురువారం మండలంలోని రామడుగు రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకన్న మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన నేల ప్రకృతి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కాకుండా మానవుడి ఆరోగ్యం కాపాడుకోగలమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో ఎంపిక చేయబడిన గ్రామం నుంచి ఇద్దరు కృషి సఖీలు వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం చేత శిక్షణ పొంది తమ గ్రామంలో 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సలహాలు




సూచనలు ఇస్తారని తెలిపారు.కార్యక్రమంలో రామడుగు సర్పంచ్ తగుల అంజయ్య,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గ భవాని,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి)

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆత్మకూర్ మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శివాజీ యువజన మండలి అధ్యక్షుడు మజ్జిగ నరేశ్ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, పరిపాలనా దక్షత, ధైర్యసాహసాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్-2026 ను జయప్రద చేయండి

చిట్యాల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఈనెల ఫిబ్రవరి 21, 22 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ సాహితి దశాబ్ది సాహిత్య ఉత్సవాల పోస్టర్ ను చిట్యాల మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్ -2026 లో కవిత్వం, కథ,నవల, విమర్శలపై విశ్లేషణ మహిళ, యువ సాహిత్యం పై చర్చలు, పుస్తకావిష్కరణలు, కవి సమ్మేళనాలు, ఫోటో ఎగ్జిబిషన్-పుస్తక ప్రదర్శనలు, పాటలు, నాటక ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నల్లగొండ జిల్లా తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రభుత్వ/ ప్రైవేటు కళాశాలల డిగ్రీ, పీజీ విద్యార్థులకు, డ్రగ్స్ రహిత సమాజం, సుస్థిర భవిష్యత్తు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు జిల్లా స్థాయిలో నిర్వహించామని



విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, రెండు కన్సోలేషన్ బహుమతులు హైదరాబాదులో ఇవ్వబడతాయని, ఈ ఉత్సవాలను నల్లగొండ జిల్లాలోని సీనియర్ కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ప్రమోద సాహితీ ప్రధాన కార్యదర్శి తాదూరి చంద్రం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, బాదం బిక్షపతి, కరుణాకర్, వెంకటేశ్వర్లు, జాన్ వరలక్ష్మి, సరిత పాల్గొన్నారు.

# కనగల్ మండలం ధర్వేశిపురం వద్ద రోడ్డు ప్రమాదం

## నల్గొండ వైపు వెళుతున్న జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పందించి దగ్గరుండి క్షతగాత్రుడి ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలింపు

నల్గొండ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి):





గురువారం కొండమల్లేపల్లి లో నిర్వహించిన బత్తాయి రైతుల సమావేశంలో పాల్గొని నల్గొండకు తిరుగు ప్రయాణమైన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధర్వేశిపురం వద్దకు రాగానే అప్పుడే జరిగిన రోడ్డు ప్రమాదంలో కనగల్ కు చెందిన యువకుడు పరుశు రాం రక్తపు మడుగులో పడి ఉండగా గమనించి వాహనం దిగి వసిచ్చి తక్షణమే అంబులెన్స్ కు, పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రున్ని అంబులెన్స్ లో జిల్లా కేంద్రానికి పంపించారు. అంతేకాక ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా వాహనాలను దగ్గరుండి క్లియర్ చేయించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రున్ని దగ్గరుండి అంబులెన్స్ లో ఆస్పత్రికి పంపించిన జిల్లా కలెక్టర్ మానవత్వానికి అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రంజాన్ ప్రత్యేకం హరీస్.. హలీం

## కోదాడలో హరీస్ -- హలీమ్ లకు పెరుగుతున్న డిమాండ్

కోదాడ టౌన్,ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):

పవిత్ర రంజాన్ మాసం వేళ కోదాడ పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంతోకళకళలాడుతోంది. ఉపవాస దీక్షల మధ్య సాయంత్రం ఇఫ్తార్ సమయానికి ప్రత్యేక వంటకాలైన హరీస్, హలీమ్లకు పట్టణంలో అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఒకప్పుడు హైదరాబాద్ వంటిమహానగరాలకు మాత్రమే పరిమితమైన ఈ రుచులు ఇప్పుడు కోదాడ ప్రజలకు సులభంగా అందుబాటులోకి రావడం విశేషం.ప్రత్యేక బట్టీలతో సందడిపట్టణంలోని తారా టీ స్టాల్, ప్రమీల టవర్ పరిసరాలు, అనంతగిరి రోడ్డులోని మహి ఫిల్ మండీ వద్ద ప్రత్యేక బట్టీలను ఏర్పాటు చేసి హరీస్, హలీమ్ తయారు చేస్తున్నారు.మధ్యాహ్నం నుంచే పెద్ద పెద్ద కుండల్లో గోధుమలు, మాంసం, నెయ్యి, సుగంధ ద్రవ్యాలు కలిపి గంటల తరబడి మగ్గిస్తూ ఈ వంటకాలను సిద్ధం చేస్తున్నారు.సాయంత్రం ఇఫ్తార్ సమయానికి వందలాది మంది అక్కడికి చేరుకుని వేడి వేడి హలీమ్‌ను ఆస్వాదిస్తున్నారు. కుటుంబ సమేతంగా, స్నేహితులతో కలిసి ప్రజలు రుచులను ఆస్వాదిస్తూ రంజాన్ ఆనందాన్ని పంచుకుంటున్నారు.శక్తినిచ్చే ఆహారంహరీస్, హలీమ్‌లు బలవర్ధక దినుసులతో తయారవుతాయి. ఉపవాసంలో ఉన్న వారికి శక్తిని అందించడంలో ఇవి ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు చెబుతున్నారు. మగ్గించిన గోధుమలు, మృదువైన మాంసం, నెయ్యి సువాసన కలిసి ఈ వంటకానికి ప్రత్యేక రుచి తీసుకొస్తాయి.పెరుగుతున్న డిమాండ్ ప్రతి రోజు సాయంత్రం అమ్మకాలు పెరుగుతున్నాయని విక్రేతలు చెబుతున్నారు. రంజాన్ నెలలో ఈ ప్రత్యేక వంటకాలకు కోదాడలో డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. యువత నుంచి వృద్ధుల వరకు అందరూ హలీమ్ రుచిని ఆస్వాదించేందుకు ఆసక్తి చూపుతున్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో రుచుల జల్లురంజాన్ మాసపు పవిత్రత, ప్రార్థనల మధ్య ఈ ప్రత్యేక వంటకాలు కోదాడ పట్టణానికి కొత్త రుచిని అందిస్తున్నాయి.ఆధ్యాత్మిక భావనతో పాటు రుచుల పండుగగా మారిన రంజాన్ వేళ, హరీస్ -- హలీమ్ కోదాడ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి.



# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)

తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం హాలియా పట్టణంలో ఆర్య క్షత్రియ సంఘం శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. హాలియా పురవీధుల్లో శోభాయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ నిజమైన నాయకుడని హిందూ ధర్మ రక్షణ కోసం స్వరాజ్య స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి,ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు శివరామయ్య,ముజ్జా శ్రీహరి,చిందే లక్ష్మణ్ రావు,శివన్నారాయణ, మాజీ కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి కాలే మస్తాన్ రావు,కాలే మాల కొండయ్య,సీతారాంబాబు,చిందే గోవిందు,ముజ్జా ప్రసాద్,జాజం కిరణ్,అక్కయ్య బాబు,కాలే నవీన్ ముజ్జ రవి పాల్గొన్నారు.

# శ్రీ శక్తి మహిళా సమైక్య భవన నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన

మునగాల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):-

మునగాల మండలంలోని గణపవరం గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధి మరియు సమావేశాల నిర్వహణ కోసం నిర్మించనున్న శ్రీ శక్తి మహిళా సమైక్య భవనం నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ భవనం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించబడనుంది. గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య శంకుస్థాపన నిర్వహించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి దిశగా మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళా సంఘాలకు ఒక సమైక్య భవనం ఉండటం వల్ల గ్రామంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామ ప్రజలకు పూర్తిగా చేరవేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ చంద్రయ్య , పి.ఆర్.ఏ.ఇ వసంత , ఏపీఓ, గ్రామ ఉపసర్పంచ్ , , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ భవనం నిర్మాణంతో మహిళలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు



# మున్సిపల్ చైర్‌పర్సన్‌కు లారీ అసోసియేషన్ ఘన సన్మానం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):



కోదాడ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులను ది కోదాడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని వారి నివాసంలో అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుసుమ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టడం పట్టణానికి గర్వకారణమని, ఆమె నాయకత్వంలో కోదాడ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా తమ అసోసియేషన్ నాయకులు ఐదుగురు కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం కోదాడ పట్టణ ప్రజల ఆకాంక్షాలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, కోశాధికారి జానీ బాబా, జాయింట్ సెక్రటరీ కోటేశ్వరరావు, సామా వెంకట్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు రాష్ట్ర చైర్మన్ రామినేని శ్రీనివాస్, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్,తోట శ్రీను, గుండపునేని నాగేశ్వరరావు, విలాసకవీ నరసరాజు, ఆవుల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ సైన్స్ ప్రతిభ పరీక్షలు

ఆలేరు ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయిలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ రావుల సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 8 9 తరగతులలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు. మండల విద్యాధికారి లక్ష్మీ మాట్లాడుతూ సబ్జెక్టు ఉపాధ్యాయులు అందరూ తమ తమ సబ్జెక్టుల్లో మేధస్సును వెలికి తీసేలా ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి ప్రతిభ పరీక్షల వల్ల విద్యార్థులలో పోలితత్వం అలబడుతుందని మెదడు చురుకుతనంగా తయారయ్యే అవకాశం ఉందని భవిష్యత్తు కాలంలో ఇలాంటి టాలెంట్ టెస్టులు పోటీ పరీక్షలలో సిద్ధం కావడానికి ఉపయోగపడతాయి అన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురుని జిల్లా స్థాయికి ఎంపిక చేసునట్లు తెలిపారు. ఈ ప్రదీప పరీక్షలో ప్రథమ బహుమతి చొప్పదండి సంజయ్, ద్వితీయ బహుమతి సంధ్య, తృతీయ బహుమతి సాక్షర లను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల ఉపాధ్యాయులు సంజీవరెడ్డి ,శ్రీను, చంద్రశేఖర్, నాగేశ్వరరావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు -- పండ్ల పంపిణీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల

మోత్కూరు ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాటిమట్ల శివాజీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా అవసరమైన ఎగ్జామ్ స్టేషనరీని అందజేశారు. అలాగే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి రూ. 5016 నగదు బహుమతి, రెండవ స్థానం పొందిన విద్యార్థికి రూ. 3016 నగదు బహుమతి ప్రదానం చేస్తామని శివాజీ యూత్ ప్రతినిధులు ప్రకటించారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షులు గణగాని రాజేష్, ఉపాధ్యక్షులు రాచకొండ కరుణసాగర్, ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, కోశాధికారి రేగటి రాకేష్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు లింగమల్లు, మల్లయ్య, యాదయ్య, చిరుమర్తి యాదయ్య, కవిత, తిరుపతి, కృష్ణవేణి హాజరయ్యారు.

అలాగే శివాజీ యూత్ సభ్యులు దొండ మధు, చల్ల సన్నీ, చల్ల ప్రవీణ్, చెల్లగొల్ల గణేష్, మారుపాక పవన్, యేళ్ల సాయి, రాచకొండ సునీల్, చల్ల వంశీ, నందు, చల్ల నవీన్, మర్రి పరమేష్, సుభాష్, నవీన్, మహేష్, మనోజ్, రాకేష్, మర్రి మనోజ్, చెల్లగొల్ల మధు, కోటమర్తి మధు, ఎల్లంల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.



# కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్ గౌడ్ కి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ, అభినందన సన్మానం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల జరిగిన మిర్యాలగూడమున్సిపల్ ఎన్నికల్లో 37 వ, వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన పెద్ది శ్రీనివాస్ గౌడ్ కి గురువారం మిర్యాలగూడ డివిజన్ గౌడ సంఘం భవనం నందు సంఘం అధ్యక్షుడు గుండు శ్రీరాములుగౌడ్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. పెద్ది శ్రీనివాస్ గౌడ్ ని గౌడ ప్రముఖులందరూ ఎంతో ఘనంగా సన్మానం చేశారు. పెద్ది శ్రీనివాస్ గౌడ్ రాజకీయ నేపథ్యం,సేవా కార్యక్రమాల గురించి, వారు సంఘానికి చేసిన సహాయ సహకారాల గురించి పలువురు వక్తలు చెప్పారు. ఈ అభినందన,సన్మాన కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ ఇంత ఘనంగా సన్మానం చేసిన గౌడ సంఘం పెద్దలకు,ప్రజలకు ఎల్లకాలం రుణపడి ఉంటానన్నారు. సంఘం భవన నిర్మాణం కోసం విరివిరిగా విరాళాలు సేకరిస్తానని,కౌన్సిలర్ గా తనను ఎన్నుకున్న 37 వ, వార్డు ప్రజలకోసం నిరంతరం,అహర్నిశలు పనిచేస్తూ,మన జాతి



పేరును చిరస్థాయిగా నిలబెడతానని హామీ ఇచ్చారు. అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకునూరి బసవయ్య గౌడ్, గుండు నరేందర్ గౌడ్, జెర్రీ పోతుల రాములు గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, అంతటి రాములు గౌడ్, ఐతగాని సత్యం గౌడ్, పెద్ది సైదులు గౌడ్, అంజయ్య గౌడ్, ఉదయ భాస్కర్ గౌడ్, గాధగోని మహేష్ గౌడ్, కప్పల సనత్ శ్రవణ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి




**ఆలేరు ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలో మహారాజు చత్రపతి శివాజీ విగ్రహాన్ని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా శివాజీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకూడదు అని యువత కలిసికట్టుగా పనిచేయాలని వారూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, రవి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పేరుపూ రాములు, పల్లె సంతోష్, శివాజీ యూత్ సభ్యుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి దోతిగూడెం సర్పంచ్ - వార్డ్ సభ్యులు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో భూదాన్ పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ మరియు బీఆర్ఎస్ వార్డ్ సభ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుమారు 50 మంది అనుచరులతో కలిసి వారు పార్టీ కండువాలు ధరించి అధికారికంగా కాంగ్రెస్‌లోకి ప్రవేశించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఇండిపెండెంట్ సర్పంచ్ యాట జంగయ్య ముదిరాజ్, 2వ వార్డ్ మెంబర్ ముద్దం నిర్మలమ్మ, 3వ వార్డ్ మెంబర్ అంజయ్య, 6వ వార్డ్



మెంబర్ సొప్పరి సత్తయ్య ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ చేరికలతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో వేలంపాట



నాంపల్లి,ఫిబ్రవరి,19(ప్రజాజ్యోతి):మండలంలోని టిపి గౌరారం గ్రామ పరిధిలోని చలిదోన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం సమీపంలో గురువారం కొబ్బరికాయల వేలం పాట నిర్వహించారు. ఈ కొబ్బరికాయల వేలాన్ని నెల్లికంటి కృష్ణయ్య రూ.4, 20,000 లకు దక్కించుకున్నారు. ఇందులో భాగంగా రూ. 2లక్షల 30వేలు అడ్వాన్సుగా చెల్లించగా, మిగిలిన రూ.1లక్ష 90 వేలు స్వామివారి తలంబ్రాలు నాడు ఇవ్వాలని దేవాలయ కమిటీ నిర్ణయించినారు. ఈ సందర్భంగా కృష్ణయ్యకు పలువురు అభినందనలు తెలిపారు.

# న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ ధర్నా

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):**

నల్లగొండకు చెందిన నాయవాది జి. నరేష్ పై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారంమిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ న్యాయవాది నరేష్ ఇంటి పై దాడిచేసినటువంటి దుండగులను తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కి తరలించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఒక కేసులో ముద్దాయి తరుపునవాదిస్తున్నటువంటి లాయర్ ఇంటి పై దాడి చేసి ఇంటిలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేసి,అడ్డువచ్చిన భార్య పిల్లలపై పాషవికంగాదాడి చేసి కొట్టి భయభ్రాంతుల కు గురి చేసిన దుండగు లను అరెస్టు చేసి వారిపై కఠినమైన కేసులు పెట్టలని డిమాండ్ చేశారు. ఈసందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూరాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒకచోట న్యాయవాదులపై పాశవిక దాడులు జరుగుతున్నాయని, చాలామంది న్యాయవా దులని నడిరోడ్డు మీద బహిరంగంగాచంపేస్తున్నారని. న్యాయవాదుల ఇంటి మీద దాడి చేసి కుటుంబ సభ్యులను హతమార్చాలని చూస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చి వారిపై దాడులకు పాల్పడేవారిని ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా వెంటనే శిక్షించేలా ప్రభుత్వం కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి,ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, గొడ్డటి సాయికుమార్ యాదవ్, కర్ణం లింగయ్య, ఎస్సార్ కే ప్రభాకర్, ఏజీపీ శ్రీధర్ గౌడ్, పుట్లూరు పుల్లారెడ్డి, సిహెచ్ పద్మయ, కస్తూరి నాగేందర్, అలుగుబెల్లి స్వరాజ్యం,మట్టయ్య దూపాటి,రాజశేఖర్ నాయక్,రాయారపు భాస్కర్,మోదాల మల్లేష్, శీలం వీరేంద్ర నాయుడు, పెద్ద మామ్ కిరణ్,వినోద్, బాలు నాయక్, వల్లేటి రాము,మంద సైదులు, కందిబండ శ్రీనివాస్, గాదే చంద్రశేఖర్ రెడ్డి, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీలోని అనుముల ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. కలెక్టర్ గా సునీత,జిల్లా విద్యాధికారి శిల్ప మండల విద్యాధికారి మేఘన ప్రధానోపాధ్యాయులు సిద్ధూ లు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నప్పుడు వారు బోధన వెనుక ఉన్న శ్రమను బాధ్యతను అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంచి కంటి మధు,విజయలక్ష్మి, యశోద,మమత,గుర్రం సత్యనారాయణ రెడ్డి,యమునా తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సైన్స్ దినోత్సవం



ఆలేరు ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా టాలెంట్ టెస్ట్ లో ప్రధమ బహుమతి సింధు మాదూరి, ద్వితీయ బహుమతి వైశాలి, సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురామిరెడ్డి, గ్యాపార్, ఉపాధ్యాయులు రాజగోపాల్, భాగ్యశ్రీ ,శ్రావణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, భవాని ,రాజశేఖర్ రెడ్డి ,మల్లేశం, సుధారాణి, రమేష్ ,శ్రీలత, రేణుక ,శ్రీదేవి, నవ్య పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



ఆలేరు ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని బహదూర్ పేట ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆశీర్వాదం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన వంగూరు రమేష్ కుమార్తె - కుమారుడు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగటి మల్లికార్జున్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, చిన్న నారాయణపురంమాజీ సర్పంచ్ కొత్తనరసింహ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జంగిలి



మల్లికార్జున్, బొబ్బలి వెంకన్న, వంగూరు మహేష్, బొబ్బిలి శివ, గుండెబోయిన శివ, బొబ్బిలి శంకర్, ముత్యాల శివ, విగ్నేష్, చింటూ, అనిల్, రవి, యాదయ్య పాల్గొన్నారు.

# అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

## పిల్లల ఆహారంపై రాజీ లేదు

## సర్పంచ్ గంగిరెడ్డి తులిశమ్మ కన్నా రెడ్డి

కోదాడ రూరల్ ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి:

కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రం-1 , ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి తులిశమ్మ కన్నా రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న భోజనం, బాలామృతం, కోడిగుడ్లు, పాలు తదితర పౌష్టికాహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి కూడా పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందుతున్న ఆహార నాణ్యత, పరిమాణం, పరిశుభ్రత అంశాలను పరిశీలించిన సర్పంచ్, పిల్లల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రతి చిన్నారికి సరైన పౌష్టికాహారం అందేలా చూసుకోవాలని అంగన్వాడి టీచర్ ఆయాలకు ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలనఅనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సర్పంచ్, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును సమీక్షించారు. పిల్లలతో నేరుగా మాట్లాడి భోజనం రుచి, నాణ్యత, పరిమాణం గురించి తెలుసుకున్నారు. భోజనాన్ని స్వయంగా పరిశీలించి తగిన సలహాలు, సూచనలు అందించారు. గ్రామంలో పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సర్పంచ్ చర్యలను గ్రామస్తులు



అభినందించారు. పిల్లల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రతి వారం అంగన్వాడి కేంద్రం పాఠశాలను సందర్శిస్తూ ఆహార పంపిణీపై పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ స్వరాజ్యము, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, టీచర్ సుజాతలను అభినందించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ సీతారాములు, వార్డు సభ్యులు వెంకటరమణ, గ్రామ పెద్దలు రామిరెడ్డి, కొండలు, ఆయా పార్వతమ్మ, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది నరేష్,మరియు కుటుంబ సభ్యుల పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

## తక్షణమే న్యాయవాద రక్షణ చట్టం బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి

## కట్టా అనంతరెడ్డి,మంద నాగేష్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు

నల్గొండ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి చోటుచేసుకున్న అత్యంత దారుణ ఘటన న్యాయ వృత్తి గౌరవాన్ని, న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని తీవ్రంగా కలిసి వేసిందని నల్లగొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంతరెడ్డి, మంద నగేష్ అన్నారు. న్యాయవాది జి.నరేష్ నివాసంపై కొంతమంది దుండగులు దాడి చేసి ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా హత్యాయత్నానికి కూడా వెనుకాడకపోవడం అమానుషమైన చర్య అన్నారు. నరేష్, భార్యపై, చిన్న కూతురిపై విచక్షణారహితంగా దాడి చేయడం మనసును కలచివేసే ఘటన అన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని న్యాయవృత్తి పట్ల ఉన్న ద్వేష భావనకు, న్యాయ పరిరక్షణ వ్యవస్థపై ఉన్న సవాల్‌కు స్పష్టమైన నిదర్శనంఅన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిన్న రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది న్యాయవాదులు వెళ్లి ఎస్ఐ కి ఫిర్యాదు చేశారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గురువారం నల్లగొండ జిల్లా బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి, జిల్లా కోర్టు సముదాయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. న్యాయవాదుల ఐక్యత, ఆవేదన, ఆగ్రహం నిరసన ద్వారా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కార్యదర్శి మంద నగేష్ మాట్లాడుతూ.. గత ఐదు,ఆరు సంవత్సరాలుగా న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిత్యం ఎక్కడో ఒకచోట న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి, న్యాయపాలనకు ముప్పు అన్నారు. ఇటీవల చేవెళ్లలో మహిళా న్యాయవాదిని హత్య చేయడం, హైదరాబాద్‌లో మరో న్యాయవాదిపై హత్య ఘటన, ఇప్పుడు నల్లగొండలో జరిగిన దాడి ఇవన్నీ కలిసి న్యాయవాదుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయన్నారు .న్యాయవాదులపై దాడి అంటే న్యాయవ్యవస్థపై దాడి చేసినట్టే. న్యాయవాదులు భయాందోళనల మధ్య వృత్తి నిర్వహించాల్సి వస్తే, సామాన్య ప్రజలకు న్యాయం ఎలా అందుతుందన్నారు. కాబట్టి, తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల హక్కుల రక్షణకు సంబంధించిన చట్టంపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయసభలలో “న్యాయవాదుల రక్షణ చట్టం” బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రత, గౌరవం కాపాడకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. న్యాయవాదుల ఐక్య పోరాటం ఆగదని న్యాయం కోసం, న్యాయవాదుల రక్షణ కోసం మా ఉద్యమం కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు జి వెంకటేశ్వర్లు, ఎస్ ఆర్ ఠాగూర్, జె.భాస్కర్ రెడ్డి ఎం నాగిరెడ్డి, టి.కిషోర్ కుమార్, పి.శేఖర్, జనిగల రాములు, జి .ఎన్.ఎస్ ప్రసాద్, అన్నపూసల ఐలయ్య,బి అశోక్ కుమార్, మేక యాదగిరి రెడ్డి, ఎం.ప్రమీల,ఎన్.భాగ్యమ్మ,టి వరుణ శ్రీ,ఎ.వెంకట్ రెడ్డి, కొండ శ్రీనివాస్, బి మధు, ముక్కెర శ్రీనివాస్, కామేష్, ఎంవి రమేష్, సల్లా నరేష్ బి.సైదులు, బి.స్వామినాథ్ ,కొలగాని నిఖిల్ యాదవ్, ఆవుల ప్రేమ్ సుందర్,పందుల సైదులు, సయ్యద్ అఫ్రోజ్,జోగు నగేష్ , కుర్ర యాదగిరి,కే శంకరయ్య, అర్జున్ కుమార్, పాల్గొన్నారు.



# మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు లను ప్రారంబించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి)**

ఈరోజు వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు పగిళ్ళ నాగమ్మ- దుర్గయ్య నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు... ఈ సందర్భంగా లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే







బి ఎల్ ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు.. అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు.. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం నూతన రేషన్ కార్డులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో సల్క్ నూర్ సర్పంచ్ సతీష్ తకెళ్ళపాడు సర్పంచ్ చిటికల సుజాత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు



**వేములపల్లి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి) :**

వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మరాఠా యోధుడి శౌర్యం,ధర్మం, స్వరాజ్య భావన స్ఫూర్తిదాయకమైన విషయం అన్నారు. మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీరపుత్రు డు స్త్రీలను గౌరవించడం, ధర్మాన్ని రక్షించడం, శత్రువుపై దయ చూపకపోవడం.. ఇవే శివాజీ నేర్పిన పాఠాలన్నారు. స్వరాజ్యం కోసం చిన్న వయసులోనే కత్తి పట్టి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఛత్రపతి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకటయ్య మజ్జిగపు వెంకట్ రెడ్డి,వేణు,సైదిరెడ్డి వీరాస్వామి, శ్రీధర్,కోలా సైదులు,చెంచు బొడ్డు మల్లయ్య,సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించడం పై ఎమ్మెల్యే కి సన్మానం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా జనరల్ స్థానంలో కూడా బీసీ మహిళకు అవకాశం కల్పించడం పట్ల పిసి జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ) ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి,సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మున్సిపల్ చైర్మన్ లుగా బీసీలకు 50 శాతం అవకాశం దక్కడం బీసీల సుధీర్ఘ పోరాట విజయమన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపల్ చైర్మన్ లకు గాను బీసీలకు కాంగ్రెస్ పార్టీ 50 శాతం మున్సిపల్ చైర్మన్ లుగా అవకాశం కల్పించిందని, గతంలో ఎన్నడూ లేని బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించారని అన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని మాకు రావలసిన వాటా కోసం మాత్రమే మేము ఉద్యమిస్తున్నామని అన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా బీసీలకు జనరల్ స్థానాల్లో అవకాశం ఇవ్వాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే ని కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య,దోనేటి శేఖర్, గుండు నరేందర్ గౌడ్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.



# ప్రమాద బీమా చెక్కు అందజేత...




**హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)**

ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన పోచంపల్లి బ్యాంక్ ఖాతాదారుడి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా కింద రూ. 1 లక్ష బీమా చెక్కును గురువారం బ్రాంచ్ మేనేజర్ నంద్యాల రాజేష్ అందజేశారు. బ్యాంక్ ఖాతాదారుడు పెద్దవూర మండలం చింతపల్లి గ్రామానికి చెందిన బొంగరాల వెంకటయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా ప్రమాద బీమా కింద మంజూరైన రూ. 1 లక్ష చెక్కును బ్యాంక్ అధికారులు న్యాయవాది గొట్టిముక్కుల నరేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని జరగకూడని సంఘటనలు జరిగినప్పుడు భవిష్యత్తు తరాలకు ఉపయోగప డుతాయని తెలిపారు. కార్యక్రమంలో అకౌంటెంట్ రవీందర్ రెడ్డి,షాహిన్, భార్గవి,పవన్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి ఆలయానికి 35 వేలు విరాళం



**తుంగతుర్తి, ఫిబ్రవరి 19,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయనికి రాజబోయిన రాజేష్ స్వప్న దంపతులు 35 వేల రూపాయలు గురువారం గౌడ సంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ సంఘం నాయకులు వర్దెల్లి లింగయ్య, వగలగాని వెంకన్న, లింగయ్య, నారాయణ సత్యనారాయణ ,అశోక్ ,నాగరాజు, రాము ,బిక్షం , మంగయ్య , హరీష్ ,వీరభద్రం, కంట్లశీ,వెంకన్న ,శ్రీహరి వీరన్న, కృష్ణ, వెంకన్న ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

చిట్యాల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి); చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల సమగ్ర పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ తెలిపారు. పర్యవేక్షణ కమిటీ చైర్మన్గా గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ వైస్ చైర్మన్గా పాకాల నరసింహ కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్లు బోయపల్లి విజయలక్ష్మి కొత్త హేమలత సభ్యులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఆశా కార్యకర్త ఆవుల సునీత,చిన్నారుల తల్లులతో సహ కలిపి కమిటీని వేయడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి నెల అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నటువంటి సరుకులను పర్యవేక్షిస్తారు ఆరోగ్యలక్ష్మి పథకం కింద భోజనం నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు.



# కుంకుడు తో స్వయం ఉపాధి

## ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీహరి ప్రసాద్

గరిడేపల్లి,ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):




కుంకుడుకాయ సాగుతో రైతులు లాభదాయకమైన ఆదాయాన్ని పొందవచ్చని గడ్డిపల్లి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీహరి ప్రసాద్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో కుంకుడు కాయ సాగు,విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై అవగాహన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంకుడుకాయ పంట రైతులకు స్థిరమైన మరియు లాభ దాయకమైన ఆదాయ వనరుగా మారగలదని తెలిపారు.ఈ పంట సాగుకు తక్కువ ఖర్చుతో పాటు మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని,ముఖ్యంగా విలువ ఆధారిత ఉత్పత్తులు --- కుంకుడు కాయ పొడి,షాంపూ,సబ్బులు మరియు ఇతర సహజ ఉత్పత్తుల తయారీ ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు అదేవిధంగా బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదు పాయాలు,స్వయం ఉపాధి అవకా శాలు,చిన్న స్థాయి ప్రాసెసింగ్ యూ నిట్ల స్థాపన ద్వారా గ్రామీణ యువ త మరియు మహిళలు కూడా ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు.సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జి మాట్లాడుతు రైతులు సమూహాలుగా ఏర్పడి ఉత్పత్తులను మార్కెట్ చేస్తే మరింత లాభాలు సాధించవచ్చని కూడా ఆయన ప్రోత్సహించారు. ఉద్యాన శాఖ సూర్యాపేట డివిజన్ ఉద్యాన అధికారి మహేష్ మరియు కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి ఉద్యాన శాస్త్రవేత్త,సీ. హెచ్.నరేష్ కుంకుడుకాయ సాగు విధానాలు,మొక్కల సంరక్షణ,కోత అనంతర నిర్వహణ,మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానాలపై ప్రాక్టికల్ శిక్షణ అందించారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా కుంకుడుకాయ పంటపై రైతుల్లో అవగాహన పెరిగి, ఆదాయాన్ని పెంచుకునే కొత్త మార్గాలను తెలుసుకునే అవకాశం లభించిందని,ముగింపులో రైతులు ఈ పంటను విస్తృతంగా సాగు చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు ఎ.కిరణ్,ఎన్.సుగంధి, ఎ.నరేష్,50 మంది రైతులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# దేవలాతండలో పశు వైద్య శిబిరం

## పశుపోషణ పై అవగాహనష కల్పించిన. డాక్టర్ రవి

పాలకీడు, ఫిబ్రవరి:19(ప్రజా జ్యోతి ):



మండలంలో దేవలాతండా గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న 15 గేదెలకు చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు.40 లేగ దూడలకు నట్టలమందు అందించారు. ఈ సందర్భంగా జాన్ పహాడ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్. రవి పశుపోషణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,సురేష్ ఎల్ ఎస్ ఏ కృష్ణ, గోపాలమిత్రలు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వేముల ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతుల అందజేత

చిట్యాల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి);

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నిర్వహించినటువంటి వేముల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు మొదటి బహుమతి చిట్యాల పోలీస్ టీం వారికి 20 వేల రూపాయలు రెండవ బహుమతి చిట్యాల పట్టణానికి చెందిన జట్టుకు పదివేల రూపాయలు షీల్డ్ లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, బొంత అంజిరెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి, చీమల వీరేశం, అంతటి నరసింహ గౌడ్, చిరగొని శ్రీశైలం, మహంకాళి లింగస్వామి, వరికుప్పల సుధాకర్, దేశ బోయిన మల్లేష్, జనగాం సత్యనారాయణ, గోలి గణేష్, అంశాల సత్యనారాయణ,మారగోని యాదయ్య, కుర్మాల సురేష్, ఆర్గనైజర్లు గోలి మహేష్,చెరుకు నగేష్, కురకాల సుధీర్,చిరగొని శ్రీశైలం, ఆరూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ -- మునగాల పోలీసుల విజయం

## సెల్‌ఫోన్ టవర్ బ్యాటరీల దొంగలు

## పట్టుబడి రూ.3.60 లక్షల ఆస్తి స్వాధీనం

మునగాల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):-

మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి, సెల్‌ఫోన్ టవర్ బ్యాటరీల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.మండల పరిధిలోని జాతీయ రహదారి--65పై మొద్దులచెరువు స్టేజి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక కారు పోలీసులను గమనించి వేగంగా వెళ్లిపోవడానికి ప్రయత్నించింది. అనుమానం కలగడంతో ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వెంటాడి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.
కారు లోపల సెల్‌ఫోన్ టవర్లకు సంబంధించిన ఆరు బ్యాటరీలు ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.3 లక్షల 60 వేలుగా అంచనా వేశారు. వెంటనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు.
నిందితుల వివరాలు
విచారణలో నిందితులు
వెస్ట్ బెంగాల్‌కు చెందిన తబరక్ హుస్సేన్
ఉత్తరాఖండ్‌కు చెందిన అహ్మద్ సుఫియాన్
ఉత్తరప్రదేశ్‌కు చెందిన రైసుద్దీన్
ఉత్తరప్రదేశ్‌కు చెందిన సులేమాన్
అని గుర్తించారు.
వీరు గతంలో సెల్‌ఫోన్ టవర్ల వద్ద బ్యాటరీ పనులు చేయడం ద్వారా పరిచయం ఏర్పరుచుకున్నారని, ఆ అనుభవాన్ని ఉపయోగించుకుని టవర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు.
ఇతర జిల్లాల్లో కూడా దొంగతనాలు
వికారాబాద్, గద్వాల జిల్లాల్లో ఐదు చోట్ల ఇలాంటి దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు తెలిపారు. దొంగిలించిన బ్యాటరీలను సికింద్రాబాద్‌కు చెందిన అమిత్ కుమార్ అనే వ్యక్తి ద్వారా ఢిల్లీలో ఉన్న వ్యక్తికి విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ దొంగతనాల ద్వారా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు.
అదేవిధంగా, మునగాల మండల పరిధిలో జాతీయ రహదారి--65పై ఇంద్రానగర్ వద్ద ఉన్న జియో సెల్ టవర్ నుండి కూడా ఆరు బ్యాటరీలను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు.
కేసు నమోదు -- రిమాండ్‌కు తరలింపు




నిందితుల నుండి ఆరు బ్యాటరీలు, ఒక కారు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.
మునగాల పోలీసులు అప్రమత్తంగా ఉండడం వల్లే ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకోవడం సాధ్యమైందని అధికారులు పేర్కొన్నారు.

# చత్రపతి శివాజీ జీవితం నేటి తరానికి ఆదర్శం



నాంపల్లి, ఫిబ్రవరి,19(ప్రజా జ్యోతి): ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు, పరాక్రమంలో ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని నాంపల్లి పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో గురువారం శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగడి బజార్ వేణుగోపాల స్వామి ఆలయం నుండి పుర విధులలో డీజే పాటలతో నినాదాలతో అంబేద్కర్ చౌరస్తా వరకు నాంపల్లి పట్టణ సర్పంచ్ యొక్క చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశంలో స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప మహానుభావుడు శివాజీ అని, హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని, తన రాజ్యంలోని ఆడవాళ్ళందరినీ మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని, అలాంటి ధీరుడు మన దేశంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల వివిధ పార్టీల నాయకులు, యువకులు, హిందూ సంఘాల నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**పాలకవీడు, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):**

శివాజీ మహారాజ్ యువజన సంఘం నేతృత్వంలో జరిగిన శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ యువజన నాయకులు మాట్లాడుతూ, హిందూ ధర్మ రక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి యువత శివాజీ మహారాజ్ ఆశయాలను అలవర్చుకుని దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకీడు సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ లక్ష్మి సత్యం, యువజన నాయకులు, శ్రీను,హనుమంతరావు, సత్యం,సురేష్,రాజేష్, వీరయ్య, అన్వేష్, నవీన్, చంటి, సందీప్, సతీష్, వీరబాబు, కమల్, శిధర్, వేణు, బీజేపీ మండల అధ్యక్షులు, నరి నాయక పాలుగోన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

### మండలంలో 100% ఫార్మర్ రిజిస్ట్రేషన్ లక్ష్యంగా ప్రత్యేక సమావేశం

### తహసిల్దార్ స్రవంతి

**గరిడేపల్లి,ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి) :**

రైతుల సంక్షేమ పథకాలు సమయానికి అందేలా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతి న పూర్తి చేయాలని తహసీల్దార్ స్రవంతి సూచించారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో మీ సేవ ఆపరేటర్లు మరియు జీపీఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు పూర్తిగా అందాలంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ సక్రమంగా, వేగంగా జరగడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా,అవసరమైన పత్రాలు సమర్పించిన వెంటనే నమోదు పూర్తిచేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్‌లో ఎటువంటి సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రతి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి,ప్రత్యేక డ్రైవ్ ద్వారా వాటిని క్లియర్ చేయాలని తెలిపారు.రైతులకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం, అప్రమత్తంగా పనిచేయడం మీ సేవ ఆపరేటర్లు, జీపీఓల బాధ్యత



అని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ 100 శాతం పూర్తిచేయాలనే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈనెల 28 న చివరి తేదీ అని తెలిపారు.ఈ సమావేశంలో మండల రెవెన్యూ సిబ్బంది,మీ సేవ కేంద్రాల ప్రతినిధులు, జీపీఓలు పాల్గొన్నారు.

## నాగంపల్లి మోతయ్య చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్



చిట్యాల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ తండ్రి మాజీ ఉపసర్పంచ్ నాగంపల్లి మోతయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఈ కార్యక్రమంలో ఆరగూడ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగంపల్లి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి,ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు లింగస్వామి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నూతి తిరుమలేష్,మాజీ కౌన్సిలర్ రేముడాల లింగస్వామి,ఎడ్ల మహాలింగం,శ్రీనివాస్,ఆరూరి రాములు,వల్లందాస్ దశరథ,లింగస్వామి,మధు,సాపిడి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పలువురికీ నివాళులు అర్పించిన నలగాటి ప్రసన్నరాజ్





చిట్యాల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం వెంబాయి గ్రామంలో గురువారం నాడు తెలంగాణ ఉద్యమ నాయకుడు ఓర్సు వెంకటేష్ అకాల మరణం చెందడంతో ఆయన పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్, అనంతరం బోయగుబ్బ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రేగుల గడ్డ మల్లయ్య మరణించడం తో ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తదనంతరం తాళ్లవేల్లంల గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన బాల నరసింహ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు అశోక్, పోలపల్లి సత్యనారాయణ, బొంబాయి నరసింహ, ఉయ్యాల నరసింహ, దోసపాటి శంకర్, పామనగుల్ల యాదగిరి, కొమ్మనపల్లి ఉషయ్య తదితరులు పాల్గొన్నారు

### రఘునాథపురం లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

రాజాపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించిన రాజాపేట సబ్ ఇన్స్పెక్టర్ లింగారెడ్డి శివాజీ గూర్చి వివరించారు. రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, చిన్న గౌరాయపల్లి సర్పంచ్ భోగ లక్ష్మీనారాయణ, ప్రధాన ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, ఏఎస్ఐ ప్రకాష్ యాదయ్య చిన్న గౌరాయపల్లి ఉప సర్పంచ్ సూర శ్రీను గ్రామ వార్డు మెంబర్లు ఎర్ర మల్లేశం తుంగ అక్షయ్ కుమార్ వడ్లకొండ మధు నాయకులు కటకం వెంకటేశం నల్ల అశోక్ పుట్టబర్తిని మల్లికార్జున్ కొండం రాజు కటకం చిన్న వెంకటేష్ భోగరాజు కటకం నాభూషణం యువ నాయకులు బొద్దుల శ్రీకాంత్ కటకం రమేష్ లోక వెంకటేష్ సామల భాస్కర్ పరమేష్ పులి నవీన్ మార్క శివ పిట్టల వెంకటేష్ సంగిశెట్టి అనిల్ కట్కం పృథ్వి రాజు బత్తేం నాగరాజు ఉచ్చంతల కవీందర్ గొర్రెంకల సాయి తుంగ స్వామి మిట్ట పవన్ గొర్రెంకల అనిల్ బేతి అనిల్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి

## నియోజకవర్గం లో ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

## త్వరలో మిర్యాలగూడ పట్టణానికి మరో 2500 ఇళ్లు - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):**





పేదోడి సొంతింటి కల నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తాను కృషి చేస్తున్నానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. గురువారంమిర్యాలగూడ, వేములపల్లి మండలాల లోని తక్కెళ్ళపాడు, సల్కునూరు గ్రామాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే బిఎల్ఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పాటైన రెండు సంవత్సరాలలో 3500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేద కుటుంబాల సొంతింటి కలనునెరవేర్చామన్నారు.

అతి త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో అదనంగా 2500 ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇప్పటికే అనేక పథకాలు సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు అందించడంతోపాటు, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని గడిచిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి అత్యధిక స్థానాల్లో గెలిపించారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సల్కనూర్ సర్పంచ్ సతీష్, తక్కెళ్ళపాడు సర్పంచ్ చిటికల సుజాత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పందిరి గీతను సన్మానించిన సం.పో.అధ్యకులు కాటం వెంకన్న



చిట్యాల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఇటీవల కాలంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 12వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి చిట్యాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎన్నికైన పందిరి గీతా రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన చిట్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న ఈ కార్యక్రమంలో పెద్ద కాపర్తి ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, సాగర్ల నాగరాజు, ఏర్పుల నరసింహ, భైరవని బిక్షం, బస్సు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండల ప్రజలకు యూరియా తిప్పలు తీర్చాలి.. చిగుళ్ల లింగం

**రాజాపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి )**

రైతులకు యూరియా తిప్పలు తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం కోరారు. రాజపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో యూరియా సమస్యలపై రాజాపేట వ్యవసాయ అధికారిని పద్మజ కు రైతుల పక్షాన గురువారం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా చిగుళ్ల లింగం మాట్లాడుతూ రైతులకు యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేయడం వలన ఒక్క నిమిషములనే మొత్తం బుకింగ్ అయిపోతుందని, ఎక్కువ భూమి ఉన్న వాళ్ళు భూస్వాములకు భూమి సాగు చేయకుండానే ఎక్కువ యూరియా బుక్ చేసుకుంటున్నారని, దీనివలన సన్న కారు రైతులు యూరియా బుకింగ్ అవడం లేదన్నారు. రైతులకు కనీసం ఫోన్ కూడా సరిగ్గా లేదనీ, యాప్ లో ఎలా బుక్ చేసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూరియా బుకింగ్ యాప్ ను తొలగించి సకాలంలో రైతు వేదికల ద్వారా గ్రామ గ్రామానికి వాలంటీర్ల ద్వారా భూమి పాసుబుక్, ఆధార్ కార్డు ద్వారా యూరియాను రైతులకు యధావిధిగా సరఫరా చేయాలని




ప్రభుత్వాన్ని కోరారు. రైతులను ఇబ్బంది పెడితే మరో ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు మూలపోచయ, గణేష్ ,రాములు, మల్లేశం అన్ని గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్ లో కెసిఆర్ ను కలిసిన తిరుమలేష్



రాజాపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను శుక్రవారం ఫామ్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది మళ్లీ కెసిఆర్ సీఎం కానున్నారని అన్ని వర్గాల ప్రజలు సమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. కెసిఆర్ ను కలవడం సంతోషంగా ఉందని తిరుమలేష్ చెప్పారు.

# దత్తప్పగూడెంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే పేదలకు ఇండ్లు: ఎమ్మెల్యే మందుల సామేల్

**మోత్కూర్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం లోనీ దత్తప్పగూడెం గ్రామం ప్రజా ప్రభుత్వంలోనే పేదలకు ఇండ్లు సాధ్యమవుతాయని, ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రెస్ పార్టీకి చెందిన గొప్ప సంకల్పమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పేర్కొన్నారు. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో లబ్ధిదారురాలు గనగాని సువర్ణ సాయిలు నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాడు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు ఇండ్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో మళ్లీ పేదల కోసం ఇండ్ల నిర్మాణం చేపట్టడం కాంగ్రెస్ పార్టీ ఘనతేనని తెలిపారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో బొందల గడ్డలు, స్మశాన వాటికలు మాత్రమే నిర్మించిందని విమర్శించారు. మోత్కూర్ మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించిన ప్రజలకు, అలాగే దత్తప్పగూడెంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టిన గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయడం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. దత్తప్పగూడెం గ్రామంలో కత్వ సమస్యల పరిష్కారానికి ఇరిగేషన్ డీఈతో ఇప్పటికే మాట్లాడానని, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపితే ఇరిగేషన్ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండు యాదగిరి గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పి. వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఇటికాల ఎల్లమ్మ, కౌన్సిలర్లు గనగాని శైలజ, కుర్మిళ్ల ప్రమీల పాల్గొన్నారు.



# ఎరువులు అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు - అగ్రికల్చర్ ఆఫీసర్ శశాంక్

**చింతలపాలెం, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):**

ఎరువులను ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయించిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శశాంక్ హెచ్చరించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో యూరియా బస్తాలను ఎమ్మార్పీ ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నారని కొంతమంది రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన వ్యవసాయ అధికారి మండల కేంద్రంలోని ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యూరియా బస్తాలను తప్పనిసరిగా ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ఫెర్టిలైజర్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎరువుల దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి ) : తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను బ్యాంక్ ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ దండు మల్కాపూర్ బ్రాంచ్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఎంవీ రూరల్ ఫోల్క్ ఆర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం బ్యాంక్ దండు మల్కాపూర్ బ్రాంచ్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాటల ద్వారా, మాటల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా గ్రామస్తులకు అర్థమయ్యే రీతిలో సైబర్ మోసాలపై, అటల్ పెన్షన్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జీవనజ్యోతి భీమా యోజన



పథకం, ఖాతాల రీకేవైసీ వివరాల గురించి ఖాతాదారులకు ఆహ్వాన కల్పించారు. బ్యాంక్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కోసం బ్యాంక్ ఆధ్వర్యంలో అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని, అన్ని రకాల రుణాలను ఇవ్వడం జరుగుతుందని, ఖాతాదారులు బ్యాంకు అమలు చేస్తున్న పథకాలను ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖాతాదారులు తీసుకున్న రుణాలు సకాలంలో చదివించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాకు నూతనంగా స్నిఫర్, ట్రాకర్ శునకాలు చేరిక

## 8 నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకుని జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన డాగ్ హాండ్లర్లు

**నల్లగొండ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి )**



నల్లగొండ జిల్లా పోలీసు విభాగానికి భద్రతా పరంగా మరింత



బలాన్నిచ్చే విధంగా రెండు ఎక్స్‌ప్లోసివ్ గుర్తించే స్నిఫర్ (బిట్టు,చింటూ) శునకాలు, ఒక ట్రాకర్ (సోను) శునకం నూతనంగా చేరినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ శునకాలు హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, (ఐఐటీఏ) మోహినాబాద్ లో ఎనిమిది నెలలపాటు ప్రత్యేక,కఠిన శిక్షణను పూర్తి చేసుకున్నాయి.శిక్షణ సమయంలో ఎక్స్‌ప్లోసివ్ పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల తనిఖీ, నేరస్థుల అడుగుజాడల గుర్తింపు, గందరగోళ పరిస్థితుల్లో విధి నిర్వహణ వంటి అంశాలలో శునకాలకు ప్రావీణ్యం కల్పించబడింది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం డాగ్ హాండ్లర్లు కానిస్టేబుళ్లు ఫకృద్దీన్,సతీష్,దుర్గాప్రసాద్ లు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి శిక్షణ విధానం, శునకాల సామర్థ్యాలు, ఫీల్డ్‌లో అవి పనిచేసే తీరు తదితర వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో జరిగే దొంగతనాల, మర్డర్ కేసుల విచారణలో ట్రాకర్ శునకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సంఘటన స్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసిగట్టి, పోలీసులకు దర్యాప్తులో దిశానిర్దేశం చేయడంలో ట్రాకర్ శునకం సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఇలాంటి శునకాలు అనేక క్లిష్టమైన కేసుల చేదనలో కీలక ఆధారాలను అందించాయని ఆయన అన్నారు. అలాగే, స్నిఫర్ శునకాలు ముఖ్యంగా వి.ఐ.పి.ల పర్యటనలు, భారీ ప్రజాసభలు, ఉత్సవాలు, జాతరలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఎన్నికల సమయంలో ముందస్తుగా తనిఖీలు నిర్వహించడంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. అనుమానాస్పద బ్యాగులు, వాహనాలు, భవనాలు మరియు ప్రాంగణాలలో ఎక్స్‌ప్లోసివ్ పదార్థాల గుర్తింపులో ఇవి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ శునకాల సేవలను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునక దళం వంటి ప్రత్యేక విభాగాలను సమన్వయంతో ఉపయోగించుకుంటూ శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.నూతనంగా చేరిన ఈ శునకాలతో నల్లగొండ జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద విషయాలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐ రాము,అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, ఆర్ఎస్ఐలు సాయిరాం,సంతోష్, శ్రావణి, అ తదితరులు ఉన్నారు.

# వారానికి సరిపడా యూరియా అందిస్తాం కలెక్టర్ హామీ..!

## రైతుల యూరియా ఇక్కట్లు తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్... సానుకూలంగా స్పందించిన కలెక్టర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):**






మిర్యాలగూడ నియోజకవర్గం లోని ఆయకట్టు రైతుల యూరియా ఇక్కట్లను గురువారం జిల్లా కలెక్టర్ కు విన్నవించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చంద్రశేఖర్ వారం రోజులకు సరిపడా యూరియాను అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. స్థానిక క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులు, రైతులతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు యూరియా ఇబ్బందులను ఎమ్మెల్యేకు తెలిపారు. ఆయకట్టులో అత్యధికంగా వరి సాగు చేస్తున్న నేపథ్యంలో యూరియా అత్యవసరంగా ఉందని, రానున్న వారం రోజులు చాలా కీలకమని, రైతులకు ఇప్పటివరకు ఇచ్చిన యూరియా కంటే అధికంగా సొసైటీలలో స్టాక్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ కు ఫోన్ లో తెలిపారు. దీంతో వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చంద్రశేఖర్ వారం రోజులకు సరిపడా స్టాకు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ ఈ వారం రోజులు రైతులు అప్రమత్తంగా ఉంటూ, యూరియాను ఆన్లైన్లో బుక్ చేసుకుని,ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదానాయక్, అధికారులు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు.

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:**




ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి. ముఖ్యమంత్రి కప్ పోటీలలో భాగంగా జిల్లా స్థాయి ఆటల పోటీల నుంచి గెలుపొంది రాష్ట్రస్థాయి అండర్ 14 యోగ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి గురువారం తెలిపారు. మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో గల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అండర్ 14 బాలికల విభాగంలో సబ్ జూనియర్స్ విభాగంలో ఎ చందన, జి నాగశ్రీ, ఏ భవ్య శ్రీ, బాలుర విభాగంలో కే తనిష్ విద్యార్థులు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి యోగ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను, ఉపాధ్యాయులు అభినందించారు. స్కూల్ పిడిని ప్రత్యేకంగా అభినందించారు.

# రైతులు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

## ఏఈఓ నిమ్మ పిచ్చయ్య.

**నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:**

మండల వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులంతా తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నడిగూడెం క్లస్టర్ ఏఈవో నిమ్మ పిచ్చయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరపతి నందు రైతు సోదరులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ కార్డ్, లింక్ అయిన మొబైల్ నెంబర్, ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాలైన పీఎం కిసాన్, రైతుబంధు, లాంటి పథకాల కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకి సంక్షేమ పథకాలు అందుతాయని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే అమలు కావనితెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ అన్నది రైతులకు ప్రత్యేక నెంబర్ తో డిజిటల్ గుర్తింపు కార్డు అని తెలిపారు. కనుక రైతు సోదరులు ఆయా క్లస్టర్ పరిధిలో ఏఈఓల ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు



# రామన్నపేటలో ఘనంగా శివాజీ శోభాయాత్ర శంకుస్థాపన కార్యక్రమం

**రామన్నపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి**



రామన్నపేట మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మల్లికార్జున బిన్నీ రైస్ మిల్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని జీజాబాయి వేషధారణలతో అందరినీ అబ్బురపరిచారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిక సత్యనారాయణ,ఉపసర్పంచ్ మోటె రమేష్,నాయకులు సాల్వేరు అశోక్, జినుకల ప్రభాకర్,జెల్లా వెంకటేశం,వనం చంద్రశేఖర్, గోదాసు పృథ్వీరాజ్,నకిరేకంటి మొగులయ్య,సిందం లింగయ్య,బండ మధుకర్ రెడ్డి,వనం అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు సంబంధించినటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద భూమి పూజతో కార్యక్రమం నిర్వహించారు. తదుపరి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కొరకై కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ గరిక సత్యనారాయణ,లీగల్ అడ్వైజర్లు గా జినుకుల ప్రభాకర్, కాంపాటి యాదగిరి,బాసిరాజు అశోక్ గౌరవ సలహాదారులుగా ప్రముఖ గ్రామ పెద్దలను ఎన్నుకోగా,అధ్యక్షుడుగా చొల్లేటి శివ కిరణ్, ఉపాధ్యక్షులుగా బాసాని రాజు, వావిళ్ళ సంతోష్,దావనూరు అజయ్,ప్రధాన కార్యదర్శిగా ఏనూతుల సురేష్,కల్లూరి నరేష్, బట్టె సంతోష్,కార్యదర్శులుగా దావనూరు శివ,గొరిగే నరేష్,దొంత నాగరాజు,పిట్టల మహేష్, నామనంది వినయ్,గండికోట రాకేష్,కోశాధికారులుగా కైరంకొండ సంతోష్ కుమార్,అలిసేరి వంశీ, ఉప కోశాధికారులుగా సాల్వేర్ ప్రవీణ్, చెరుకు ఉపేందర్, ట్రెజరీ రికార్డర్ గా అలిసేరి కళ్యాణ్,సోషల్ మీడియా సభ్యులుగా వర్గాల నితిన్,కామిశెట్టి వికాస్,గాదె నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది.

# చత్రపతి శివాజీ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకం..!

**వచ్చే శివాజీ జయంతి నాటికి పట్టణంలో విగ్రహం ఏర్పాటు**

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):**



హిందూ సామ్రాజ్య నిర్మాత, మరాఠా యోధుడు చత్రపతి శివాజీ పోరాట స్ఫూర్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). గురువారం పట్టణంలో హిందూ వాహిని,వి హెచ్ పి, బిజెపిల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం మొఘలాయిలకు వ్యతిరేకంగా చిన్న వయసులోనే రణరంగంలో వీర పోరాటం చేసిన యోధుడు చత్రపతి శివాజీ అని అన్నారు. సమాజంలోని అనేక సమస్యలపై యువత కూడా చత్రపతి పోరాట స్ఫూర్తితో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వచ్చే ఏడాది శివాజీ జయంతి నాటికి మిర్యాలగూడ పట్టణంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## దత్తప్పగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మోత్కూరు ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో మంచి పాలన, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాల్సిన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీదేవి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. నరహరి, మౌనిక, ఉపాధ్యాయులు సింధు, రాజేష్, శివ, మంగి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు. స్వపరిపాలన అంటే పారదర్శకత, బాధ్యత, సమానత్వం అని వివరించారు. విద్యార్థులు దేశ అభివృద్ధికి పునాది రాళ్లని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రసంగాలు, నినాదాలు చేసి కార్యక్రమాన్ని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు స్వపరిపాలన ప్రాముఖ్యతపై వివరించారు. చివరగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమం ముగిసింది.



# ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు ప్రతినిధిగా కర్ల ఎంపిక

మఠంపల్లి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఫిబ్రవరి 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జానపద అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ పూర్వ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న సభలకు మఠంపల్లి గ్రామానికి చెందిన కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఇట్టి మహాసభలకు అన్ని రాష్ట్రాల నుండి 2000 మందికి పైగా తెలుగు కవులు ప్రతినిధులుగా హాజరవుతున్నారు. మాతృభాష తెలుగును రక్షించుకునేందుకు ఇట్టి మహాసభలు దోహదం చేస్తున్నాయని శ్రీనివాస్ తెలిపారు అమ్మ భాష తెలుగు మమకారం నిండిన మాతృభాష అనిమేలుకుందాము తెలుగు మాట్లాడుకుందాం మని సాహిత్య సాగరమై జగతిని మేల్కొపుదామని శ్రీనివాస్ తెలిపారు. ఈ మహాసభలలో ముప్పవరపు వెంకయ్య నాయుడు భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతివర్యులు, కందుల దుర్గేష్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు,గద్దె రామ్మోహన్ రావు విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే, సుజనా చౌదరి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, బోండా ఉమామహేశ్వరరావు ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు ప్రతినిధిగా కర్ల శ్రీనివాస్ ఎంపిక పట్ల మఠంపల్లి గ్రామస్తులు బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.